RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి154 పేజీలు 04 బుధవారం19 నవంబర్2025

# బలంగా తిరిగి వస్తాం

## ఓటమికి పూర్తి బాధ్యత నాదే

**మన సాక్షి గొంతుక డెస్క్** పార్టీ ఓడిపోయినా, తప్పులను సరిదిద్దుకుని మరింత బలంగా తిరిగి వస్తుందని, వెనక్కి తగ్గేది లేదని ప్రశాంత్ కిషోర్ స్పష్టం చేశారు.నిజాయితీగా ప్రయత్నించాం కానీ విఫలమయ్యాం, దానికి పూర్తి బాధ్యత నాదే. ఎదురుదెబ్బ తగిలింది కానీ తప్పులు దిద్దుకుని, మమ్మల్ని మేము బలోపేతం చేసుకుంటాం, బలంగా తిరిగి వస్తాం, వెనకడుగు వేసేది లేదు అని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని మార్చడంలో మాత్రం విఫలమయ్యాం. చాలా కృషి చేసిన.. ఎక్కడో ఫెయిల్ అయ్యాం. ప్రజల మనసులను అర్థం చేసుకోవడంలో నేను విఫలమయ్యాను కాబట్టి, ఆ నిందంతా నాపైనే వేసుకుంటాను. మేము చేసిన ప్రయత్నాలను సమీక్షించుకుంటాం. నా ప్రయత్నాలు విఫలమైనందుకు క్షమించండి అని అన్నారు.





# బనకచర్లకు అనుమతులివ్వొద్దు

**మన సాక్షి గొంతుక డెస్క్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్లాన్ చేస్తున్న పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుకు తాము వ్యతిరేకమని, ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని.. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరారు



# అతి పెద్ద పొరపాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ

**మన సాక్షి గొంతుక డెస్క్** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులను దూరం చేసుకోవడం పెద్ద తప్పిదమని కవిత స్పష్టం చేశారు. ‘సీనియర్ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావును బీఆర్ఎస్ వదులుకోవడమే అతి పెద్ద పొరపాటు’ అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ లాంటి రాజకీయ అనుభవజ్ఞులే ఇటువంటి తప్పులు చేయడం ఆశ్చర్యకరమని, అనుభవజ్ఞులైన నేతలను వదులుకోవడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నుంచి చాలా మంది వెళ్లిపోతున్నారనే భావన నెలకొందని ఆమె అన్నారు. తుమ్మల లాంటి నేతనే కాపాడుకోలేని పార్టీ, ఇతరుల పరిస్థితి ఏంటని బీఆర్ఎస్‌లో ఉన్నవారు ఆలోచిస్తున్నారని కవిత పేర్కొన్నారు.



# అర్బన్ నక్సల్స్ నమ్మి ప్రాణాలు కోల్పోవద్దు

**మన సాక్షి గొంతుక డెస్క్** మావోయిస్టులారా... అర్బన్ నక్సల్స్ నమ్మి ప్రాణాలు కోల్పోవద్దు అనికేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సా చేస్తున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పోగేసుకుంటున్నారు. వాళ్ల మాటలు నమ్మి అమాయక పేదలు తుపాకీ పట్టి అడవుల్లో తిండి తిప్పలు లేక తిరుగుతున్నారు. మావోయిస్టుల చావుకు అర్బన్ నక్సల్స్ కారకులు. నక్సల్స్ కు సపోర్ట్ చేసిన అర్బన్ నక్సల్స్ ద్రోహులు. తక్షణమే తుపాకీ వీడి జన జీవన స్రవంతిలో కలవండి. మీకు మరో 4 నెలలు మాత్రమే గడువు. వచ్చేమార్చి నాటికి మావోయిజాన్ని అంతం చేసి తీరుతాం’ అని హెచ్చరించారు.

# 2015 గ్రూప్-2 ఫలితాలు రద్దు

**మన సాక్షి గొంతుక డెస్క్** 2015 గ్రూప్ 2 పరీక్షపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. సెలక్షన్ లిస్ట్‌ను రద్దు చేసింది. టీజీపీఎస్సీని 8 వారాల్లో కొత్త తుది జాబితా విడుదల చేయాలని ఆదేశించింది.2015లో విడుదలైన గ్రూప్-2 నోటిఫికేషన్‌కు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది.



# ఫిట్ నెస్ ఫీజులు 10 రెట్లు పెంపు..!

**మన సాక్షి గొంతుక డెస్క్** దేశవ్యాప్తంగా వాహనదారులకు కేంద్రం ఇవాళ భారీ షాక్ ఇచ్చింది. వాహనాల ఫిట్ నెస్ ఫీజుల్ని భారీగా పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్ర రవాణామంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.దీని ప్రకారం వివిధ కేటగిరీల్లో ఫీజుల్ని దాదాపు 10 రెట్ల వరకూ పెంచేశారు. దీంతో ఇకపై వాహనాల ఫిట్ నెస్ టెస్టులు భారం కాబోతున్నాయి. కేంద్రం నిర్ణయంపై వాహనదారులు భగ్గుమంటున్నారు

# వాట్సాప్ లో “మీ సేవ” సేవలు

**మన సాక్షి గొంతుక డెస్క్** వాట్సాప్ మీసేవ సర్వీసులను(మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్) బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణలో మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580కి పైగా మీ సేవా సర్వీసులను వాట్సాప్ ద్వారా పొందే విధంగా ఏర్పాట్లు చేశారు. మెటా, మీ సేవ సంయుక్త భాగస్వామ్యంతో ఈ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. మీ సేవ సెంటర్స్ చుట్టూ తిరిగే పని లేకుండా సేవలను సులభతరం చేసింది తెలంగాణ ప్రభుత్వం..



# సిపిఐ వందవ వార్షికోత్సవాలకు విస్తృతంగా ప్రచారం






**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 18 హైదరాబాద్ సిపిఐ పార్టీ వందవ వార్షికోత్సవాలకు మరియు ఈనెల రానున్న ప్రచార జాతకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో వివిధ రూపాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. మంగళవారం నాడు వాల్ రేటింగ్ రాస్తున్న పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... కరపత్రాల ద్వారా వాల్ రేగుల ద్వారా కళారూపాల ద్వారా ప్రతి గ్రామంలోనూ సిపిఐ 100 వార్షికోత్సవ సభ యొక్క ఉద్దేశాన్ని లక్ష్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, మారుమూల గ్రామాలకు, గిరిజన తండాల్లోడు పార్టీ సిద్ధాంతాలను ప్రచారం చేయాలని సిపి పార్టీ నాయకులు చేసిన త్యాగాలను ఈ తరం యువతకు పార్టీ ప్రజాసంఘాలలో వాళ్ల సభ్యులుగా చేర్చుకొని పార్టీ బలోపేతానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. 2014 సంవత్సరంలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు తప్పుడు ప్రచారం చేసిందని ముఖ్యంగా కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ధరలు తగ్గిస్తామని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని లీటర్ పెట్రోల్ డీజిల్ 50 రూపాయలకే అందిస్తామని ఇలాంటి ప్రజాకర్షణ నినాదాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి అవేవీ అమలు చేయకుండా దేశంలో ప్రజల మధ్య మతవిద్వేషాలు భావోద్వేగాల రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటుందని ఆరు దశాబ్దాలుగా ప్రజల కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను ముఖ్యంగా ఎల్ఐసి బ్యాంకులు టెలికాం గనులు చివరికి రక్షణ రంగ పరిశ్రమలు సైతం ప్రైవేటీకరణ చేసేందుకు నడుంబిగించారని దేశ సంపదను అంబానీ ఆదాని కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతుంటే పేదలు మరింత పేదలుగా అవుతున్నారని రైతులను కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చారని వీటి రద్దు కొరకు సిపిఐ పోరాడుతున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్ ఎస్కే హజరత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు జయవీర్ రెడ్డి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం**తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని మార్కెట్ యాడ్ నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక శాసన సభ్యులు జయవీర్ రెడ్డి వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలి అని మద్దతు ధర పొందాలని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సన్న వరి రకానికి క్వింటాళ్లకు 500 బోనస్ వినియోగించుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందిగా ఉన్న అధికారులతో పాటు అటు మిల్లర్లతో మాట్లాడి రైతులకు న్యాయం చేకూర్చేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అదేవిధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి పథకాలను వివరించడం జరిగింది వారితోపాటు ఈ కార్యక్రమంలో హాలియ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి , జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగరెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ , మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ నాయక్ , ఉపాధ్యక్షులు లాలు నాయక్ ,పెద్దలు రాఘవ రెడ్డి , స్థానిక ఎమ్మార్వో అనిల్ మరియు ఏవో ప్రభుత్వ అధికారులు మరియు మండల నాయకులు గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయి పురస్కారం




**మన సాక్షి గొంతుక న్యూస్: మంచిరియల్:**జల శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్‌డీ అండ్ జీఆర్) 2024వ సంవత్సరానికి గాను జాతీయ స్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా దేశ రాజధాని న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాల్‌లో మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు జాతీయస్థాయిలో మొదటి 3 స్థానాలు సాధించాయి. జల్ సంచాయి – జన్ భాగిదారి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం 5 లక్షల 20 వేల 362 పనులను పూర్తి చేసి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకును సాధించింది. మొదటి కేటగిరిలో మంచిర్యాల జిల్లా అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది.కేంద్ర జలశక్తి శాఖ జాతీయ 6వ జల పురస్కారాలలో సంయుక్త విజేతలు సహా 46 విజేతలను ప్రకటించింది. ఈ పురస్కారాలను అత్యుత్తమ రాష్ట్రం, అత్యుత్తమ జిల్లా, అత్యుత్తమ గ్రామ పంచాయతీ, అత్యుత్తమ పట్టణ స్థానిక సంస్థ, అత్యుత్తమ పాఠశాల / కళాశాల, అత్యుత్తమ పరిశ్రమ, అత్యుత్తమ జల వినియోగదారు సంఘం, అత్యుత్తమ సంస్థ (పాఠశాల / కళాశాల కాకుండా) అత్యుత్తమ పౌర సంఘంతో పాటు జల రంగంలో అత్యుత్తమ వ్యక్తి అనే కేటగిరీలు ఉన్నాయి. ప్రతి పురస్కార విజేతకూ ప్రశంసపత్రం, ట్రోఫీతో పాటు కొన్ని కేటగిరీల్లో నగదు బహుమతులను అందజేశారు. జాతీయ సంపదగా పరిగణిస్తూ నీటి వనరుల్ని అభివృద్ధి చేయడం, సంరక్షించడంతో పాటు సమర్థంగా నిర్వహించడానికి అవసరమైన విధాన ప్రణాళికను సిద్ధం చేసి, ఆయా కార్యక్రమాలను అమలు పరిచే బాధ్యతను జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక కేంద్ర శాఖను ఏర్పాటు చేసి అప్పగించారు.నీటి నిర్వహణ, జల సంరక్షణల విషయంలో జాతీయ స్థాయిలో చైతన్యాన్ని పెంపొందింపచేయడానికి ప్రధాన మంత్రి మార్గదర్శకత్వంలో జల శక్తి శాఖ ఒక విస్తృత ఉద్యమాన్ని కొనసాగిస్తుంది. ఈ దృష్టి కోణానికి అనుగుణంగా, ప్రజల్లో నీటి ప్రాధాన్యం గురించి అవగాహనను పెంచడానికీ, నీటిని ఉపయోగించుకోవడంలో అత్యుత్తమ పద్ధతులను అనుసరించేలా వారిని ప్రోత్సహించడానికీ జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్‌డీ అండ్ జీఆర్) జాతీయ జల పురస్కారాలను ఇవ్వడాన్ని 2018లో మొదలుపెట్టింది. 2వ, 3వ, 4వ, 5వ జాతీయ జల పురస్కారాలను వరుసగా 2019, 2020, 2022, 2023 సంవత్సరాలలో అందించారు. హోం మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ)కు చెందిన రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్‌లో 2024 అక్టోబరు 23న 2024 సంవత్సర 6వ జాతీయ జల పురస్కారాల (ఎన్‌డబ్ల్యూఏ) ప్రక్రియను ప్రారంభించగా 751 దరఖాస్తులు వచ్చాయి. న్యాయ నిర్ణేతల సంఘం దరఖాస్తుల పరిశీలన, మూల్యాంకనం పూర్తి చేశారు. ఎంపిక చేసిన దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలనను కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)తో కలిసి కేంద్ర భూగర్భ జల మండలి (సీజీడబ్ల్యూబీ) పూర్తి చేసింది. ఈ క్షేత్ర స్థాయి నివేదికలను ఆధారం చేసుకొని, సంయుక్త విజేతలు సహా మొత్తం 46 విజేతలను 2024 సంవత్సరానికి గాను ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సి.ఆర్. పాటిల్, జల శక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి, జల వనరులు, నదుల వికాసం, గంగ సంరక్షణ విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్‌డీ అండ్ జీఆర్) కార్యదర్శి వి.ఎల్. కాంతా రావు, తాగునీరు, పారిశుధ్య విభాగం కార్యదర్శి అశోక్ కె.కె. మీనా, జల శక్తి శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత ఆర్డినెన్స్ పై

# సంతకం చేసిన గవర్నర్...




**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 18 హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై ఉన్న ఇద్దరు పిల్లల నిబంధన రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై నిబంధనను ప్రభుత్వం ఇటీవల ఎత్తివేయగా ఆర్డినెన్స్ పై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉన్నా సర్పంచ్, వార్డ్ మెంబర్, ఎంపీటీసీ, జడ్పీటీసీ వంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరైనా పోటీ చేసే అవకాశం లభించింది. ఈ నిర్ణయం పై తెలంగాణ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ ఆశావాహులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






# వాట్సాప్ లో మీ సేవ సర్వీసులు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు..

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 18 హైదరాబాద్ మీసేవ సర్వీసులను వాట్సాప్ ద్వారా పొందేల ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సేవలను మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం ప్రారంభించారు. ప్రజలు మీ సేవలో పొందే అటువంటి 580 సేవలను ఇకనుండి వాట్సాప్ లోనే పొందవచ్చని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రజలు ఇంటి నుండే విద్యుత్ బిల్లు ఆస్తి పన్ను చెల్లింపులు చేయొచ్చు అలాగే ఆదయ ధృవీకరణ పత్రాలు జనన మరణ ధ్రువీకరణ పత్రాలు వంటివి కూడా ఇంటి నుండి తీసుకునే వీలు ఉంటుందని ఆయన తెలిపారు. ఇవన్నీ క్రమంగా వాట్సాప్ లో అందుబాటులోకి వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు మీడియాకు తెలిపారు. 38 ప్రభుత్వ విభాగాలు చెందిన సర్వీసులన్నీ వాట్సాప్ ద్వారా పొందే అవకాశం ఉంటుందని 8096958096 నంబర్ కు హాయ్ అని మెసేజ్ చేసి సేవల పొందవచ్చు అని ఆయన తెలిపారు.



### సమ్మక్క- సారలమ్మ దేవతలను

# దర్శించుకున్న కలెక్టర్

**మన సాక్షి గొంతుక గోదావరిఖని** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని మూరు మూర్ కస్తూర్బా బాలికల హాస్టల్ ను, గోలివాడ సమ్మక్క –సారలమ్మ దేవతలను దర్శించుకొని జాతర జరుగు ప్రదేశాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయా శ్రీ హా ర్ష మాట్లాడుతూ త్వరలో జరగబోయే సమ్మక్క–సారలమ్మ జాతర జరిగే ప్రదేశంలో ఎలాంటి వసతులు ఉండాలో కావాలా అని అక్కడి ప్రజలను తెలుసుకొని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా ఇదివరకు ఉన్నటువంటి తాత్కాలిక రోడ్లను, కరెంటును, భక్తులకు పూజ స్నాన గదులు, మరుగుదొడ్లను శాశ్వతంగా ఉండే విధంగా తక్షణమే ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష, ఎండోమెంట్ అధికారి రాజ్ కుమార్, డిప్యూటీ తాహా శీ ల్దార్ మల్యాల తిరుపతి, మండల ప్రజాపరిషత్ అధికారి సుమలత, ఎంపీ ఓ బైరి వేణుమాధవ్, మండల రెవెన్యూ గిరిధవార్లు శ్రీమన్,నాయకులు పెంద్రు హనుమాన్ రెడ్డి, ఆవుల గోపాల్ యాదవ్, కోలా రామ్ మూర్తి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పానగంటి సత్యనారాయణ,గిట్ల శంకర్ రెడ్డి, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## రహస్యంగా తరలిస్తున్న గంజాయి

# చాక్లెట్లు పట్టివేత...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 18 హైదరాబాద్ చందానగర్ బిహెచ్ఎల్ మీదుగా రహస్యంగా తరలిస్తున్న గంజాయి చాక్లెట్ల వ్యాపారని స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం పట్టుకుంది. బిహెచ్ఎల్ నుండి చందానగర్ వైపు వెళ్లే దారిలో వేణుగోపాల స్వామి ఆలయం వద్ద ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు సీఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు ఈ దాడిలో 3.1 కిలోల గంజాయి చాక్లెట్లు 850 గ్రాముల ఎండు గంజాయితో నిందితుడు పట్టుబడ్డాడు. అతని నుండి బైక్ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకటేశ్వర్లు మీడియాకు తెలిపారు.

# పత్తి రైతులను రక్షించండి: కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ



మన సాక్షి గొంతుక గోదావరిఖనిపెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ తెలంగాణ పత్తి రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. 2025%-%26 పత్తి కొనుగోలు సీజన్ నేపథ్యంలో, కేంద్ర టెక్స్టైల్స్ యూనియన్ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్కు ఎంపీ అధికారిక లేఖ పంపి పలు కీలక సూచనలు చేశారు. సీసీఐ ప్రతిపాదించినట్టు రాష్ట్ర సగటు పత్తి దిగుబడిని 11.74 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించడం తప్పు నిర్ణయం అని ఎంపీ పేర్కొన్నారు. ఈ అంచనా రాష్ట్రంలోని 33 జిల్లా కలెక్టర్లు మరియు వ్యవసాయ శాఖ డైరెక్టర్ సమర్పించిన ధృవీకరించిన డేటాకి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు.ఈ సీజన్‌లో ఇప్పటి వరకు మొత్తం 6,680 ఎంఎంటిలు పత్తి కొనుగోలు కాగా, 3,175 మంది రైతులు లబ్ధి పొందారు. పత్తి కొనుగోలు మొత్తం విలువ ?52.25 కోట్లు, అందులో ?15.04 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమయ్యాయని ఆయన అన్నారు.ఇప్పటికే మోంతా తుఫాను కారణంగా నష్టపోయిన రైతుల పరిస్థితి మరింత దెబ్బతింటుందని, దిగుబడి అంచనాలను తగ్గించే నిర్ణయాన్ని పునర్విమర్శించాలని ఎంపీ వంశీ కృష్ణ కోరారు.అదేవిధంగా, పత్తి మిల్లర్లు %డ% ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సూచించిన మాయిశ్చర్ నార్మ్స్, %ూ1/ూ%2 విభజన సమస్య, స్లాట్ బుకింగ్ కష్టాలు, జిన్నింగ్ మిల్లుల కార్యకలాపాల సమస్యలు వంటి అంశాలను కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సానుకూల చర్యలను ఎంపీ ప్రశంసించారు. టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్, 176 మార్కెట్ యార్డుల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, సీసీఐతో కలిసి జిన్నింగ్ మిల్లుల మ్యాపింగ్, అవగాహన కార్యక్రమాలు రైతులకు మేలు చేస్తాయని తెలిపారు.ఎంపీ వంశీ కృష్ణ ప్రధాన డిమాండ్లు:రాష్ట్ర సగటు పత్తి దిగుబడి 11.74 క్వింటాళ్లుగా కొనసాగించాలి. మాయిశ్చర్ పరిమితిని 20% వరకు సడలించాలి.మిల్లర్లు %డ% ట్రేడర్స్ అసోసియేషన్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.ఈ చర్యలతోనే రైతులకు న్యాయమైన ధరలు మరియు సాఫీ కొనుగోలు ప్రక్రియ సాధ్యమవుతుందని ఎంపీ గడ్డం వంశీ కృష్ణ స్పష్టం చేశారు.

# ఇంటర్ కాలేజీ విద్యార్థిని

## - చెయ్యి నుజ్జు నుజ్జు

మన సాక్షి గొంతుక గోదావరిఖని




ఎన్టీపీసీకి కృష్ణ నగర్ కు చెందిన మేఘన గవర్నమెంట్ గర్ల్స్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి ని మేఘన సోమవారం సాయంత్రం కాలేజీ ముగించుకొని ఇంటికి వెళు ్తుండగా బస్టాండ్ లో బస్సులో ఎక్కే సమయంలో కిందపడి గాయపడింది. బస్ కదలడంతో మేఘన ఎడమ చేతి మీదుగా బస్ టైర్ ఎక్కడం వలన ఆమె చేతి వెళ్ళు చెయ్యి నుజ్జు నుజ్జు అయి తీవ్రంగా గాయపడింది.సహచరులు స్థానికులు మేఘనను వెంటనే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అధించారు. తదుపరి వైద్యం దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ నగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలిచడం జరిగింది. మేఘనకు ఎముకలు, లిగమెంట్లు, లేదా నాడులపై మరింత పరిశీలన అవసరమని వైద్యులు తెలిపారు.ఈ సంఘటన స్థానికులలో ఆందోళన సృష్టించింది. బస్సు ప్రమాదాలను నివారించడానికి, ప్రయాణికులు ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండవలసిందని అధికారులు సూచించారు.




# మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకుమాదక ద్రవ్య రహిత భారత్, జీవితానికి అవునని చెప్పండి అనే కార్యక్రమం లో భాగంగా మున్సిపల్ కమిషనర్, మేనేజర్,మెప్మా ఆర్పీ లు మరియు మున్సిపల్ సిబ్బంది అందరూ మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ,నాతో పాటు ప్రతి ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని,డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు ఆక్రమణ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని,డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుదాము అని కమిషనర్ సంపత్ కుమార్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేనేజర్ ఉదయ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు హెల్త్ అసిస్టెంట్ వార్డు ఆఫీసర్ లు,మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా ఆర్పీలు ప్రతిజ్ఞలో పాల్గొన్నారు.

### కొమురవెల్లి మల్లన్న జాతర ఇబ్బందుల గురించి

# ఎస్ఐకి వినతి

మన సాక్షి గొంతుక, కొమరవెల్లి (19 నవంబర్ 2025)



సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థాన చుట్టుపక్కల గల అయినాపూర్, గురువన్నపేట, పోసానిపల్లి, తపస్ పల్లి, తదితర గ్రామాల ప్రజలకు జాతర సమయంలో మూడు నెలల పాటు రహదారి ఇబ్బందులను తప్పించుట గురించి జాతర సమయంలో ఐనాపూర్, గురువన్నపేట, పోసానిపల్లి, తపస్ పల్లి, తదితర గ్రామాల ప్రజలు జాతర సమయంలో ప్రధాన రహదారి మూసివేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా హరిత పెట్రోల్ బంక్ అవతల నుంచి కాలువ దారిని మరమ్మతులు చేపట్టి గ్రామాల ప్రజలు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని తమరికి విజ్ఞప్తి, జాతర సమయంలో ముల్లెలు మూటలతో మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులను స్థానిక పోలీసులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు, ట్రాఫిక్ పెరుగుతుందన్న అనుమానంతో ముందే భారీ గేడ్లు ఏర్పాటు చేసి కిలోమీటర్ దూరం నుంచి భక్తులను గుడి ఆవరణలోకి రాకుండా నిలిపివేస్తున్నారు. దీంతో భక్తులు తెచ్చుకున్న మూటలు మోయలేక చిన్న పిల్లలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని వచ్చే జాతరకు తగిన ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా కృషి చేయాలని కొమురవెల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి వినతి పత్రం అందజేసిన కొమురవెల్లి మండల బీజేపీ అధ్యక్షురాలు బూరుగోజు స్వరూప.

# భవిష్యత్ భాగ్యనగరం ఫ్యూచర్ సిటీనే



**గ్లోబల్ సమ్మిట్ తో మారనున్న మహేశ్వరం ముఖచిత్రం**

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 17:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం లో ప్రపంచంలో ఉన్న ప్రముఖ విద్య, ఆరోగ్య సహా ఇతర సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 8,9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నారని కేఎల్ఆర్ గుర్తు చేశారు.మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు భారత్ ఫ్యూచర్ సిటీలో పరిపాలన భవన్ నిర్మాణం సహా గ్లోబల్ సమ్మిట్ కోసం ఎంపిక చేసే స్థలాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... భవిష్యత్ భాగ్యనగరం ఫ్యూచర్ సిటీనే కాబోతుందని మరోమారు స్పష్టం చేశారు. అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడులను.ఆకర్షించేందుకు గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారీ సదస్సు నిర్వాహణకు హైదరాబాద్ నగరంలో 4 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు లక్ష్మారెడ్డి తెలిపారు. ఇప్పటికే స్కిల్ యూనివర్శిటీ, ఇతర భవనాల పనులు జరుగుతున్నాయి. పనులు జరుగుతున్న మ్యాప్ లను కేఎల్ఆర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం పరిసర ప్రాంతాలను పరిశీలించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్, జిల్లా కమిషనర్

## పెండింగ్ లో ఉన్న పనులను వేగవంతం చేయాలని సూచన





మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (19 నవంబర్ 2025): సిద్దిపేట జిల్లాలోని అత్యంత పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి కళ్యాణము బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల సందర్భంగా కొమురవెల్లి దేవస్థానం ఆవరణ, పరిసర ప్రాంతాలను సిద్దిపేట జిల్లా కలెక్టర్, కమీషనర్ ఆఫ్ పోలీస్, సిద్దిపేట జిల్లా ఇతర వివిధ శాఖల అధికారులు క్యూ కాంప్లెక్స్, 50 గదుల ధర్మశాల, కల్యాణ వేదిక ప్రాంతములను పరిశీలించి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ హైమావతి సూచించారు. ఈ సందర్భంగా 2025 డిసెంబర్ 14 నుంచి 2026 జనవరి 18 వరకు జరిగే బ్రహ్మోత్సావాలకు జిల్లా నుంచే కాకుండా హైదరాబాద్, సికింద్రాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వస్తారని వారికి తగిన ఏర్పాట్లను చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి మానిటరింగ్ చేయాలని, పార్కింగ్, బారికేడ్లు ఏర్పాట్లు చేసి భక్తుల రద్దీని కంట్రోల్ చేయాలని సూచించారు.

# కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మిరప తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామం మరియు మధిర మండలం సిరిపురం గ్రామంలో మిరప తోటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సుచరిత దేవి,పావని,చైతన్య మరియు ఉద్యాన శాఖ అధికారి ఏ విష్ణు మరియు బోనకల్ వ్యవసాయ అధికారి వినయ్,వ్యవసాయ విస్తరణ అధికారి హుస్సేన్ మధిర మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్ మరియు వ్యవసాయ విస్తరణ అధికాకారులు జిష్ణు, గురుమూర్తి మరియు మిరప రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో మిరపలో కొమ్మ ఎండు తెగులు,వేరుకుళ్ళు తెగులు,నల్ల తామర పురుగులు ఆశించడం జరుగుతుంది.కొమ్మ ఎండు తెగులు నివారణకు అజాక్సిస్ట్రోబిన్ లేదా ట్రిఫ్లాక్సిస్ట్రోబిన్ వంటి మందులతో పాటుగా ప్లాంటోమైసిన్ కలిపి పిచికారి చేసుకోవాలని చెప్పారు.వేరు కుళ్ళు తెగులు నివారణకు ట్రైకోడెర్మా విరిడి కల్చర్ను వాడాలని సూచించారు.ట్రైకోడెర్మా విరిడి ని ఎటువంటి రసాయనక ఎరువులతో కలపకూడదు. లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా కాపర్ హైడ్రాక్సైడ్ మందులను ప్లాంటోమైసిన్ కలిపి మొక్క యొక్క వేర్లు తడిచే విధంగా భూమిలో పోయాలని సూచించారు.నల్ల తామర పురుగులు గత మూడు నాలుగు సంవత్సరాలుగా నల్ల తామర పురుగులు మిరపలో ఆశించడం జరుగుతుంది.ఈ పురుగు యొక్క ఉధృతి ఇప్పుడిప్పుడే గమనించడం జరుగుతుంది.కావున నల్ల తామర పురుగుల నివారణకు వేప నూనెతో పాటుగా థాయోమిథాక్షం లేదా ఇమిడక్లోప్రిడ్,ఫిప్రోనిల్ 40 శాతం లేదా ఫిప్రోనిల్ 80శాతం వంటి మందులను వేప నూనెతో పాటు కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు.అలాగే మొక్కకు సూక్ష్మ పోషకాలు ముఖ్యంగా బోరాన్ మరియు మెగ్నీషియం 15 రోజులకు ఒకసారి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది.




# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యం.

## ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్.

**మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని** ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను నేడు స్థానిక శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మరియు జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష గారు ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్శనలో ఆసుపత్రిలో జరుగుతున్న కొత్త భవన నిర్మాణం, వార్డుల ఆధునీకరణ, అత్యవసర సేవల విస్తరణ, పరిశుభ్రతపర్యావరణ నిర్వహణ వంటి పలు అంశాలను అధికారులు సమీక్షించారు.అసుపత్రి మౌలిక వసతుల మెరుగుదలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు.జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ హర్ష గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రోగుల కోసం అవసరమైన పరికరాలు, సిబ్బంది, అత్యవసర సేవలను మరింత బలోపేతం చేయడానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.సందర్శన కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, సంబంధిత శాఖల అధికారులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సాయిబాబా కాలనీ శివాలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు

## అంచ రాములు ముదిరాజ్ దంపతుల వ్యవస్థాపకత్వంలో అభిషేకాలు అన్నదానం



**షాద్‌నగర్, నవంబర్ 18 (మన సాక్షి గొంతుక):**కార్తీక మాసం ప్రత్యేకతను పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాబా కాలనీ శ్రీ శివాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు అంచ రాములు ముదిరాజ్%-%శ్రీమతి దంపతులు భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారికి అభిషేకాలు, అలంకరణలు చేసి దేవాలయంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.కాలనీ మహిళలు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, దీపారాధనలో పాల్గొన్నారు. అనంతరం అంచ రాములు ముదిరాజ్ దంపతులు భక్తులకు అన్నసమారాధన, తీర్థప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అంచ రాములు మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు, చివరి రోజున అన్నదానం నిర్వహించడం మా కుటుంబ పరంపర. శివయ్య ఆశీస్సులతో మా కుటుంబం సుఖశాంతులతో ఉండాలని, అలాగే పదిమందికి సహాయం చేయాలనే సంకల్పంతో ఈ సేవలు చేస్తున్నాం," అని తెలిపారు.కార్యక్రమంలో సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, డా. వెంకన్నబాబు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మంగ మాధవ్ ముదిరాజ్, జర్నలిస్టులు బైరమోని మహేష్, దిర్శనం శంకర్, సిటీ కేబుల్ మల్లేష్, షాద్‌నగర్ చెస్ అకాడమీ కోచ్ వారణాసి జగన్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

# జన్మదిన సంబరాలు

**శంషాబాద్, నవంబర్ 18 (మన సాక్షి గొంతుక):**శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మధురానగర్ కాలనీ మంగళవారం ఉత్సవ శోభను సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడటంతో ప్రాంతమంతా సందడి వాతావరణం నెలకొంది.ఉదయం నుంచే కాలనీకి అభిమానులు, కార్యకర్తలు, బడుగు%-%బలహీన వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలతో హర్షధ్వానాలు చేశారు. "హ్యాపీ బర్త్‌డే వెంకటేష్ గౌడ్ " అంటూ కాలనీ నిండా సందడి చేశారు.ఈ సందర్భంగా 7వ వార్డు మాజీ కౌన్సిలర్ అంజాద్ ప్రత్యేక అతిథిగా హాజరై వెంకటేష్ గౌడ్‌ను శాలువాతో సత్కరించి, కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత ఆయన మాట్లాడుతూ "వెంకటేష్ గౌడ్ ఎప్పుడూ బడుగు%-%బలహీన వర్గాల పక్షాన నిలిచే నాయకుడు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడే శ్రీరామరక్ష. అందుకే ఇక్కడ ప్రజలు తమ ప్రేమను ఇంతగా వ్యక్తం చేస్తున్నారు," అని పేర్కొన్నారు.వెంకటేష్ గౌడ్ రాజకీయ ప్రయాణం, ప్రజాసేవలో చేసిన కృషిని ప్రస్తావించిన అంజాద్"ఇంకా ఎన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలి. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన వంటి నాయకులు బలమైన ఆధారం," అని అభిలషించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. జన్మదిన వేడుక సందర్భంగా శంషాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ కార్యకర్తల ఐకమత్యం మరోసారి ప్రతిఫలించింది.

# మొబైల్ యాక్సెసరీస్ ఎలక్ట్రానిక్స్ షాప్స్ అసోసియేషన్ సమావేశం





**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని వైష్ణవి గార్డెన్స్ లో మంగళవారం ఇబ్రహీంపట్నం మొబైల్ యాక్సెసరీస్ ఎలక్ట్రానిక్స్ షాపు ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు నాయిని మహేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై నాగరాజు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వ్యాపారంలో వ్యాపారస్తులు, వివిధ షాపుల యజమానులు సంఘటీతంగా ఉండడం అవసరం,ఇబ్రహీంపట్నం మొబైల్ ఆక్సిసిరీస్, ఎలక్ట్రానిక్స్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం నిజంగా అభినందించదగ్గ విషయామని,మొబైల్ షాప్ సమస్యలపై పోలీసుల సహకారం ఎల్లపుడు ఉంటుందని తెలిపారు.ఒకరి ఆధార్ కార్డు పై ఆ వ్యక్తి కి తెలియకుండా వేరొకరికి అదే ఆధార్ కార్డు తో సిమ్ కార్డును కొంతమంది షాప్ఓనర్స్ డబ్బుకు ఆశపడి ఇవ్వడం జరుగుతుందని,ఆలా చేస్తే షాప్ యజమాని సైతం బాద్యులు అవుతారని హెచ్చరించారు.దొంగ ఫోన్లను సైతం మొబైల్ ఫోన్ షాప్స్ యజమానులు లాక్ తీయడం,మొబైల్ నుండి అమౌంట్ డ్రా చేసి ఇవ్వడం షాప్ యజమానులు తెలియకుండనే సర్వీస్ ఇవ్వడం జరుగుతుందని,ఇలాంటివి చేయకూడదని సూచించారు. అధ్యక్షులు నాయని మహేష్ మాట్లాడుతూ వినియోగదారులకు మంచి సర్వీస్ అందించడం, సరైన విధానంలో మాట్లాడడం, షాప్ ఉండే ప్రతి వస్తువు, మొబైల్ ఫోన్స్, స్పేర్ పార్ట్స్ గూర్చి ప్రతి షాప్ లో వివరించడం జరుగుతుందని, తెలిసి ఏ షాప్ ఓనర్ కూడా దొంగ ఫోన్లు కొనడం జరగదని తెలిపారు. స్పేర్ పార్ట్స్, రిపేర్ కు మొబైల్ షాప్ ఓనర్స్ అందరూ ఒకే నిర్ణీత ధర నిర్ణయించి అమ్మకాలు జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సూరమోని సత్యనారాయణ, చెరుకూరి మహేందర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రావుల యాదగిరి, విద్యాసాగర్ జనరల్ సెక్రెటరీ ఎండి సజద్ ట్రెజరీ రాము పలు షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం కోసం కృషి చేస్తున్న మంత్రి కొండ సురేఖకి కృతజ్ఞతలు

## మహాదేవుని శ్రీనివాస్ కొమురవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (19 నవంబర్ 2025):** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ మంగళవారం రోజు విలేకరులతో మాట్లాడుతూ కొమురవెల్లి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ నెలకొని ఉన్న పలు సమస్యలను జనగామ అసెంబ్లీ ఇన్చార్జి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, రాష్ట్ర దేవాలయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వాటిని పరిశీలించి అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకొని గతంలో ఉన్న స్పెషల్ దర్శనాలను రూపాయలు 150 మరియు 500 మాత్రమే ఉంచి గతంలో ఉన్న 100 రూపాయల దర్శనాన్ని రద్దు చేయడం జరిగింది. దీనితో సామాన్య భక్తులు ధర్మ దర్శనానికి వెళ్లడానికి రెండు లైన్లు ఉపయోగపడతాయి ఎక్కువ మంది ధర్మ దర్శనం చేసుకోవడానికి వీలవుతుంది. అలాగే గతంలో శానిటేషన్ కార్మికుల సంఖ్య మొత్తం కలిపి 100 వరకు మాత్రమే ఉండేది దానిని ఈసారి దాదాపు 300 కు పైగా ఉండేటట్టు చూడమని మంత్రి ఆదేశించడం జరిగింది. ఇందులో కేవలం దేవస్థానం మీద భారం వేయకుండా ప్రభుత్వం నుండి కూడా సగం మందిని నియమించాలని మంత్రి ఆదేశించడం జరిగింది. కొమురవెల్లి ఆర్చ్ గేటు వద్ద భక్తులు రోడ్డు క్రాస్ చేయడానికి ఇబ్బంది పడడం గతంలో అక్కడ యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కూడా కోల్పోవడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన మంత్రి అక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయడం కోసం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే జాతర సమయంలో రద్దీ ఉన్న వారాల్లో వాహనాలను దూరం నిలపడం చేత అక్కడి నుండి దేవాలయం కు రావడానికి భక్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రెండు ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయాలని మంత్రి ఆదేశించడం జరిగింది. దేవాలయం వద్ద దేవస్థానం వారివి నాలుగు సులబ్ కాంప్లెక్స్ లు గ్రామపంచాయతీ ఆధీనంలో రెండు సులభ కాంప్లెక్స్ లు ఇప్పటి వరకు అందుబాటులో ఉన్నాయి భక్తుల రద్దీ దృష్ట్యా అదనంగా నూతన సులభ్ కాంప్లెక్స్ లు సబ్ స్టేషన్ వద్ద బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. వీటితోపాటు కొమురవెల్లి జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించి జాతర ఏర్పాట్లకు సంబంధించి ప్రభుత్వం నిధులు వచ్చేందుకు ఇతర దేవాలయాలకు మాస్టర్ ప్లాన్ చేసి ప్రభుత్వం అభివృద్ధి చేయాలని సంకల్పించిందో అలాగే కొమరవెల్లి ని కూడా మాస్టర్ ప్లాన్ రూపొందించి అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాలను తీసుకువెళ్లి ప్రభుత్వం తరపున నిధులు ఇప్పిస్తానని మంత్రి తెలియ జేయడం జరిగింది. కొమురవెల్లి ఆలయ అభివృద్ధి భక్తుల సౌకర్యం కోసం సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్న మంత్రి కొండా సురేఖ కి మహదేవన్ శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డైరెక్టర్ లింగంపల్లి శ్రీనివాస్, కొమరవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజ్, మండల సెక్రెటరీ సార్ల లింగం, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నరసింహులు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏర్పుల రాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బొచ్చు ఎల్లయ్య, టౌన్ అధ్యక్షుడు గుండ మహేష్, మండల సెక్రటరీలు ఉప్పల వంశీ, ఇనిశెట్టి కిరణ్, మండల సోషల్ మీడియా యూత్ కోఆర్డినేటర్ కోయడ ప్రశాంత్, కొమురవెల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గొదల నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత ప్రయాణం మన బాధ్యత

### నేటి బాలలే రేపటి పౌరులు బుగ్గారం ఎస్సై సతీష్...



**జగిత్యాల జిల్లా నవంబర్ 18 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**బుగ్గారం మండలం వెలగొండ గ్రామంలో మంగళవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై సతీష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల నుండి వచ్చే సెల్ ఫోన్ మెసేజ్లు ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయరాదాని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, మైనర్లకు ద్విచక్ర వాహనాలు నడపరాదు అని ద్విచక్ర వాహనాల ప్రయాణంలో హెల్మెట్ తప్పనిసరి ధరించాలని, గంజాయి ఇతర మత్తు పాన్యాలకు బానిసలు కావద్దుఅని నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్,టీచర్లు,విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### దొంగ మల్లన్న స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన

# డిఎస్పి డి.రఘు చందర్

**జగిత్యాల జిల్లా నవంబర్ 18 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** గొల్లపెల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో గల దొంగ మల్లన్న స్వామి దేవాలయం ను గౌరవ జగిత్యాల డిఎస్పి సందర్శించి రాబోయే మల్లన్న జాతర భద్రత ఏర్పాట్ల గురించి పర్యవేక్షించారు. వీరు వెంట ధర్మపురి సిఐ ఎ.రామ్ నరసింహారెడ్డి కూడా మల్లన్న పేట మల్లన్న స్వామి జాతర భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ స్థానిక ఎస్ఐ కి, మరియు పోలీస్ సిబ్బందికి, మల్లన్న పేట జాతర సందర్భంగా తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్ల గురించి, ట్రాఫిక్ రెగ్యులరైజేషన్ గురించి,జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో జాతర నిర్వహించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అఖిలభారత సహకార సంఘల 72వ వారోత్సవాలు.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 18 హైదరాబాద్ శ్రీకృష్ణ యాదవ సొసైటీ కాజిపల్లి గ్రామంలో 72వ అఖిలభారత సహకార సంఘం వారోత్సవాలు తెలంగాణ రాష్ట్ర గొర్రె మేకల పెంపక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన ఈ వారోత్సవాలకు ముఖ్య అతిథులుగా ఆర్డిఓ శ్రీనివాస్ రావు,డిసిఓ సత్యనారాయణ, ఏసిపి వెంకటేశ్వర్లు ఎస్సై శ్వేత, పశువు సంవర్ధక శాఖ డాక్టర్ రాకేష్ లు విచ్చేసి మాట్లాడుతూ..సహకార సంఘం అనేది దాని సభ్యులకు ఆర్థిక సహాయం అందించడానికి ఏర్పడిన సంస్థ. అవసరమైన వారికి సహాయం చేయడానికి మూలధనాన్ని సేకరించడం సభ్యుల బాధ్యత.ఇది ప్రధానంగా గ్రామీణ వర్గాలలోని బలహీన వర్గాలను సంపన్న వ్యక్తులు మరియు కంపెనీల దోపిడీ నుండి రక్షిస్తుంది.మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు దాని జనాభా అవసరాలను తీర్చడానికి వేగవంతమైన మరియు మరింత స్థిరమైన అభివృద్ధి అవసరం. ఈ రంగంలో నిర్మాణాత్మక పాత్ర పోషించాల్సిన బాధ్యత సహకార సంఘాలకు ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమం సబ్సిడీ పథకాలని ఎలా సద్వినియోగం చేసుకోవాలో వాటిపై అవగాహనలు ప్రతి గ్రామంలో నిర్వహించాలని వారు పేర్కొన్నారు. సహకార సంఘాలను విభజన చేసి సహకార సంఘాలకు ప్రతి జిల్లాలో ఎన్నికలు జరపాలి. చిన్నాభిన్నమై వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తగిన న్యాయం చేయాలని చదువుకున్న యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,పాల ఉత్పత్తి అభివృద్ధి కోసం మినీ పాల డైరీలకు 80% సబ్సిడీ ఇవ్వాలని ప్రభుత్వ అధికారులకు వివరించారు, ఈ సమయంలో అధికారులు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రాథమిక సహకార సంఘాలకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అశోక్ తెలిపారు.ఈ వారోత్సవాలలో భాగంగా సహకార సంఘాల అధ్యక్షులకు ప్రశంస పత్రాలతో సత్కరించారు అనంతరం కులుముల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సహకరించిన పోలంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దర్శనాల రమేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా గొర్రె కాపరుల సంఘం అధ్యక్షులు చేగుంట రాజన్న యాదవ్,జిల్లా బీసీ ఉద్యమ నాయకులు డాక్టర్ చుంచు రాజు కిరణ్,డాక్టర్ చుంచు గురువయ్య,డాక్టర్ ఎంకే రాజేష్,ముదిగిరి కొమురయ్య,నియోజకవర్గం అధ్యక్షులు పోతం సమ్మయ్య యాదవ్,మెండే మల్లేష్ యాదవ్,కాట వేణి మహేష్ యాదవ్,కొమ్ము శ్రీనివాస్ యాదవ్,వేల్పుల పర్వతాలు యాదవ్,కొమ్ము దుశాంత్ కుమార్ యాదవ్,యూత్ అధ్యక్షులు బోయిని మల్లేష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,దయ్యాల రాజన్న,సిద్రం రాజన్న,సంధన వేణి మల్లేష్,దాడి రాజబాబు, ఉప్పమల్ల శ్రీనివాస్,గట్టు మహేష్ యాదవ్,అల్లంల సదానందం యాదవ్,అరిగెల చందు యాదవ్,కొత్త సత్తిరెడ్డి ఫక్రుద్దీన్,కొమ్ము సురేందర్, రాజశేఖర్ యాదవ్,మద్దూరి గట్టయ్య యాదవ్,లింగరాజు యాదవ్,సిద్రం పోచయ్య, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు,మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యండి



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** ఎస్ఎఫ్ఐ మధిర డివిజన్ మహాసభలు నిర్వహించడం జరిగింది.నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ముంగి గోపీచంద్,మద్రి సాయికుమార్ ఎన్నికయ్యారు.డివిజన్ కమిటీ సభ్యులుగా 22 మందిని ఎన్నుకోవడం జరిగినది.ఈ డివిజన్ మహాసభలకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొనుకుల సుధాకర్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు మంద సైదులు మాట్లాడుతూ నిరంతరం విద్యారంగా సమస్యలపై పోరాటాలు చేస్తున్నాం అని,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల పట్ల ఎంత కృషి చేస్తుందని, ఈనెల 20వ తేదీన పాలేరు డివిజన్లో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్లు,ఫీజ్ రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని,మన ముందు రెండే ప్రశ్నలు ఉన్నాయి అని ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం ఎందుకు అవుతుంది?హాస్టల్ మెస్ బిల్లు పెంచారు ఎవరి కోసంజవాబు ఒక్కటే ప్రైవేటీకరణ పేరుతో విద్యను కార్పొరేట్లకు అమ్ముతున్నారు. కానీ మనం అమ్ముడుపోము, పోరాడతాం అని తెలియజేశారు.మన హక్కులు మనమే సాధించుకుందాం.మనం ఒంటరిగా ఉంటే ఓడిపోతాంమనం కలిస్తే ప్రభుత్వాన్నే కదిలిస్తాం అని అన్నారు.ఈ మహాసభలో ఎలిజాల గోపీచంద్,రాధాకృష్ణ,మధిర నియోజకవర్గ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మన సాక్షి గోంతుక న్యూస్// మహమ్మదాబాద్/ గండీడ్ ప్రతినిధి:**గండీడ్ మండలం లింగాయపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అదనంగా ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్లు సత్యనారాయణ రెడ్డి,బాలస్వామి, సీఈవో ఆశన్న,ఖాజా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, చెన్నయ్య,సురేష్, రైతులు పాల్గొన్నారు.

### లింగాయపల్లిలో వరి కొనుగోలు

# కేంద్రం ప్రారంభం



**మన సాక్షి గోంతుక న్యూస్// మహమ్మదాబాద్ /గండీడ్ ప్రతినిధి:** గండీడ్ మండలం లింగాయపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.వరి ధాన్యానికి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మద్దతు ధరతో పాటు సన్నరకం వరికి క్వింటాల్కు రూ.500 బోనస్ అందజేయడం రైతులకు ఊరట కలిగిస్తోందని పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని శుభ్రంగా, తడిలేకుండా తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, బాలస్వామి, సీఈఓ ఆశన్న, ఖాజా, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, చెన్నయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



## డ్రగ్స్ రహిత సమాజంగా మార్చుకుందాం..! వెంకటయ్య గౌడ్

### పెద్దపులి నాగారం గ్రామంలో
### మారక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 17:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. హై స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ఉద్యమంలా ప్రతీ ఒక్కరూ కదిలి రావాలన్నారు ..మంగళవారం పెద్దపులి నాగారం గ్రామంలో హై స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ - 2025. కు సంబంధించి పురపాలక సిబ్బంది మరియు మహిళా సంఘాల సభ్యుల చేత “మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ” నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,,,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం గంజాయి,డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.గంజాయి,డ్రగ్స్,అక్రమ మద్యం,నాటు సారా అమ్మకాలు,రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని,మాదకద్రవ్యాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు...



## కొట్ట సైదుకు సీఎం సహాయ నిధి రూ.60,000 అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు పాల్వాయి గ్రామానికి చెందిన కొట్ట సైదులు %వా/రా% సాయిలు అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆయన కుటుంబానికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.60,000 ఆర్థిక సహాయ చెక్కును మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.సైదులు ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు చేసిన విజ్ఞప్తికి స్పందించిన ప్రభుత్వం సహాయం మంజూరు చేయడం పట్ల గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి పెద్ద మద్దతుగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాలు అందించేందుకు తమవంతు కృషి కొనసాగిస్తామని భరోసా ఇచ్చారు.చెక్కు అందజేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బ్కెరెడ్డి విజయ్, వెంకట్ రెడ్డి, రంగరాజు వెంకటేశ్వర్లు, మాలే వెంకటరెడ్డి, గిరి రమేష్, పసునూరి కృష్ణయ్య, గిరి, బషీర్, శ్రీనివాస్, జోగి వెంకన్న, ఏదుళ్ళ గిరిబాబు, కృష్ణ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసి వినతి పత్రం అందించిన మహమ్మద్ యాకుబ్ పాషా

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:హైదరాబాద్ లో తెలంగాణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ను జనగామ హోం సాత్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్ పాషా మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన దూదేకులు మరియు ఫకీర్ల మైనార్టీలకు మోపెడు వాహనంతో పాటు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించే దిశగా ఒక పథకాన్ని ప్రవేశపెట్టగా ఇప్పటికే చాలా వరకు తహసిల్దార్ ఇచ్చినటువంటి కుల ధ్రువీకరణ ఆధారంగా దరఖాస్తు చేసుకున్నారు.తాసిల్దార్ ఇచ్చినటువంటి కుల ధ్రువీకరణ పత్రం ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని జనగామ జిల్లాలో ముస్లిం మైనార్టీలు చాలా వెనుకబడి ఉన్నారని ఈ యొక్క పథకానికి అర్హులైన వారికి ఎక్కువ శాతం ఇచ్చే దిశగా జనగామ జిల్లాకు బడ్జెట్ పెంచాలని చైర్మన్ ని కోరినట్లు యాకుబ్ పాషా తెలిపారు

## అయ్యప్ప దీవెనలు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోలు గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ బుయ్య సుధాకర్ గౌడ్ గురు స్వామి (18 వ మెట్టు) నిర్వహించిన మహా పడిపూజ మహోత్సవాన్నికి ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్, టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి,ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి అయ్యప్ప స్వామి చల్లని దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు డొంకని మహేందర్ గౌడ్, ఎస్ కే జావేద్, ఆర్కే ప్రవీణ్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ విష్ణువర్ధన్ రెడ్డి వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు, భక్తులు , బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు న్యూట్రిషన్ జ్యూస్ అందజేత



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట లోని మోడల్ స్కూల్ మరియు వాణి హైస్కూల్ విద్యార్థులకు 1250న్యూట్రిషన్ జ్యూస్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగినది. మన రాష్ట్రంలో వాస్విక్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు చాలా బాగా చేస్తున్నారని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు వాణి స్కూల్ ఉపాధ్యాయులు, వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి, ఇతరులు మొదలగు వారు పాల్గొనడం జరిగింది.




## మృతుడికుటుంబాన్నిపరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవి శంకర్

మన సాక్షి గొంతుక/మల్యాల,నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండలము రామన్నపేట గ్రామానికి చెందినచొప్పదండి నియోజకవర్గం సివిఆర్ న్యూస్ రిపోర్టర్ వెల్మ లింగారెడ్డి తండ్రి రాజిరెడ్డి అనారోగ్యంతో మంగళవారం మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యుడు సుంకే రవిశంకర్ పరామర్శించారు. వారి వెంట మాజీ సర్పంచ్ గడ్డం మల్లారెడ్డి మండల కో అప్షన్ అజారుద్దీన్ ,పోచమ్మల్ల ప్రవీణ్ కుమార్, కోరుట్ల రవీందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రియాజ్ గడ్డం మదన్ రెడ్డి మరాంపెల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనానికి అడ్డుగా వచ్చిన కుక్క వ్యక్తి మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:ద్విచక్ర వాహనానికి అడ్డుగా వచ్చిన కుక్కను ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి గడ్డ మల్లయ్య గూడా, రంగాపూర్ గ్రామాల మధ్యలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... యాచారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ ఫిరోజ్ (37) కొన్నేళ్లుగా చీదేడులోని అత్తగారింటి వద్ద నివాసం ఉంటూ మంగళపల్లి వద్ద ఉన్న ఆయిల్ మిల్లులో లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి విధులు ముగించుకొని తన స్ప్లెండర్ బైక్ టీఎస్08ఇఎస్2485 బైక్ పై చీదేడులోని అత్తగారింటికి వెళుతుండగా గడ్డ మల్లయ్య గూడ దాటగానే రోడ్డుకు అడ్డంగా వీధి కుక్క రావడంతో దాన్ని ఢీకొని తీవ్రంగా గాయపడిన స్థానికులు అంబులెన్స్ కు ఫోన్ చేశారు ఇంకా ఎప్పుడు నా వ్యక్తిని అంబులెన్స్ వైద్యుడు గమనించి అతను అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపాడు. ఈ విషయాన్ని ఫోన్ కాల్ ద్వారా కుటుంబ సభ్యులకు తెలియపరచారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉంది. అతని మృతితో చౌదర్ పల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి...

## ఆలుబాక గ్రామం లోఇసుక లారీలు అడ్డుకున్నా ప్రజలు



వెంకటాపురం నవంబర్ 18 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, ఆలుబాక గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున రోడ్ల మీదకు వచ్చి ఇసుక లారీలను అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే దాదాపు వెంకటాపురం మండలలో ఇసుక ర్యాంపులు నడుస్తూ ఉండగా ఇదే కాక భద్రాచలం చర్ల మండలాల నుంచి కూడా విపరీతంగా ఇసుక లారీలను వెంకటపురం మండలం మీదుగా తరలిస్తుండడంతో రోడ్లను ధ్వంసం చేస్తున్నాయి. ఈ రోడ్లమీద వాహనదారులకు ప్రాణాలుఅరిచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి.ఇదిలా ఉంటే ఇసుక లారీలు పెద్ద ఎత్తున రావడంతో రోడ్లపై విపరీతమైన రద్దీ పెరగడంతో వాయు కాలుష్యం దుమ్ము దులి ప్రయాణికులు రాకపోకలకి ఇబ్బందిగా మారింది. దీనితో ప్రజలు ప్రతిపక్ష నాయకులు ప్రస్తుత పార్టీలో ఉన్న కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున రోడ్లమీదకి వచ్చి లారీలను నిలుపుదల చేసి ఈ రోడ్లు ఇలా ఉంటే మమ్మల్ని ఎలా బతకమంటారు.అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ధ్వంసమైన రోడ్ల నుండి కొన్ని వేల లారీలు రోజు వెళ్తూ ఉంటే ఆ కాలుష్యం కి అనారోగ్య సమస్యలు పెద్ద ఎత్తున తలెత్తుతున్నాయి. ఇకనైనా సమస్యను పరిష్కరించాలని ప్రస్తుత గవర్నమెంట్ లో ఉన్న ఎమ్మెల్యే గారిని మంత్రి గారిని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ రోడ్లను మరమ్మత్తుల చేస్తామని చెప్పబట్టి దాదాపు రెండు సంవత్సరాల గడిచిపోతుంది. కానీ ఇంతవరకు ఒక ట్రక్కు మట్టి కూడా పోసిన పరిస్థితి లేదు . ఇకనైనా ఈ రోడ్లు పరిస్థితులను చూసి రోడ్లు నిర్మించాలని గవర్నమెంట్ ని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు గారు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని డిమాండ్ చేశారు.